

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 274 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 18-04-2025 | పేజీలు : 6

# తిరుపతిలో హైడ్రామా


### భారీగా మొహరించిన పోలీసులు



**తిరుపతి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** తిరుపతిలో గురువారం ఉదయం హైడ్రామా చోటుచేసుకుంది. టీటీడీ గోశాలలో వందకుపైగా ఆవులు మృతి చెందాయన్న భూమన ఆరోపణల నేపథ్యంలో వివాదం రాజుకుంది. గోశాల సందర్శనపై సవాళ్లు.. ప్రతిసవాళ్లతో రాజకీయం వేడెక్కింది. గోశాలను కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు సందర్శించారు. గుంపుగా కాకుండా ఐదుగురు నేతలు, వారి వ్యక్తిగత భద్రతా సిబ్బంది మాత్రమే గోశాలకు రావాలని పోలీసులు సూచించినా టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకరరెడ్డి మాత్రం గుంపుగా బయలుదేరారు. వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా చోటుచేసుకుంది. అటు వైసీపీ.. ఇటు కూటమి పార్టీల నేతలు తిరుపతిలోని టీటీడీ గోశాల సందర్శన నేపథ్యంలో పోలీసులు భారీగా మొహరించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఇళ్ల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గోశాలలోకి కూటమి నేతలు వెళ్లి వారు బయటకు వచ్చాక.. వైసీపీ నాయకులను అనుమతిస్తామని ఎస్పీ ప్రకటించారు. దీంతో ఎక్కడా పరిస్థితి అదుపు తప్పకుండా ముందస్తుగా వారి ఇళ్ల వద్ద పోలీసులు మొహరించారు. ఎస్పీ అనుమతులు లేనిదే వారిని ఇళ్లలో నుంచి బయటకు రానీయకుండా ముందస్తు భద్రత ఏర్పాటు చేశారు. రెండు పార్టీల నేతలను వేర్వేరుగా.. శ్రేణులతో కాకుండా పరిమిత సంఖ్యలోనే అనుమతిస్తామని ఎస్పీ హర్షవర్ధనరాజు స్పష్టంచేశారు. కానీ, మందీమార్బలంతో తన ఇంటి నుంచి బయలుదేరిన భూమనను అక్కడే అడ్డుకున్నారు. ఇక, గోశాల ప్రవేశ ద్వారం వద్ద పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు. ఎస్పీతో పాటు ఏఎస్పీ రవిమనోహరాచ్చారి, డీఎస్పీలు భక్తవత్సలం (తిరుపతి), చెంచుబాబు (నాయుడుపేట), కొందరు సీఐలు గోశాలలోనూ కూటమి నేతల వెంటే ఉన్నారు. మధ్యాహ్నం 1.26 గంటలకు గోశాల నుంచి వీరంతా బయటకు వచ్చారు. ఇక, భూమన అభినయ్ గోశాల వద్దకు వచ్చినా లోపలకు అనుమతించలేదు. దీనిపై అతను ఆందోళనకు ఉపక్రమించే ఆలోచన ఉందని తెలుసుకున్న పోలీసులు.. అతడిని అదుపులోకి తీసుకుని ఇంటి వద్ద వదలిపెట్టారు. ఇక, గోశాల వద్దకు వచ్చిన ఎంపీ గురుమూర్తికి, కూటమి ఎమ్మెల్యేలకు మధ్య కొంతసేపు వాగ్వాదం నడిచింది. ఎస్పీ జోక్యం చేసుకుని ఎంపీని లోపలకు పంపడంతో వివాదం సద్దుమణిగింది. పార్టీ శ్రేణులు, నేతలతో కలిసి బయలుదేరిన తనను పోలీసులు అడ్డుకున్నారంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి నేలపై పడుకుని నిరసన తెలిపారు. ఉదయం 9.30 నుంచి 45 నిమిషాలకు పైగా ఈ నిరసన చేపట్టారు. గోశాల ఘటనపై ఇంత జరుగుతున్నా సనాతన ధర్మం అంటూ మాట్లాడే పవన్ ఎందుకు మాట్లాడటం లేదని మాజీ మంత్రి రోజా ఆరోపించారు. గోశాలకు వెళ్లాలనుకున్న భూమనను పోలీసులు అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. ఈ ఏడాది మార్చి వరకు 191 ఆవులు చనిపోయాయంటూ గోశాల మేనేజరు అధికారికంగా ప్రకటన విడుదల చేశారంటూ మీడియాకు భూమన కరుణాకరరెడ్డి చూపారు. గోశాలకు ఎప్పుడైనా రావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, భూమన అభినయ్, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవన నిర్మాణాల టెండర్లు ఖరారు

### అసెంబ్లీ భవనం ఎల్ అండ్ టీకి, హైకోర్టు భవనం ఎన్‌సీసీ సంస్థకు ఖరారు



**అమరావతి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** అమరావతిలో శాశ్వత అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణాలు ఇక ప్రారంభం కానున్నాయి. ఏపీసీఆర్‌డీఏ నిర్వహించిన టెండర్లలో ఎల్1గా నిలిచిన సంస్థలకు టెండర్లను ఖరారుచేస్తూ మున్సిపల్‌శాఖ ఆదేశాలిచ్చింది. ఎల్1 టెండర్ దారులను ఖరారుచేసే అధికారం సీఆర్‌డీఏ కమిషనర్‌కు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ మేరకు టెండర్లు ఖరారు చేశారు. అసెంబ్లీ భవన నిర్మాణానికి రూ.590 కోట్ల అంచనా విలువకు గాను 4.48 ఎక్సెసతో ఎల్ అండ్ టీ సంస్థకు రూ. 617 కోట్లకు పనులు అప్పగించారు. అదేవిధంగా హైకోర్టు భవన నిర్మాణానికి రూ.750 కోట్ల అంచనా విలువకు గాను 4.52 శాతం ఎక్సెసతో రూ.786 కోట్లకు పనులను ఎన్‌సీసీ సంస్థకు అప్పగిస్తున్నట్లు మున్సిపల్‌శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వమిది




- ధాన్యం కొనుగోలులో దళారుల ప్రయేయం లేకుండా చేశాం
- మంత్రి నాదెండ్ల మనోహర్

**కంకిపాడు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకు కొత్త ఆలోచనా విధానాలతో ముందుకు వెళుతోందని, దళారులతో ప్రమేయం లేకుండా రైతులకు అండగా నిలిచిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మండలంలోని పునాదిపాడు రైతు సేవా కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ధాన్యం రాశులను రైతులు, అధికార యంత్రాంగంతో కలిసి పరిశీలించారు. దాళ్వాలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే పద్ధతి లేకపోయినా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. రూ.8600 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అనుకున్న దానికంటే వరి దిగుబడి ఎక్కువ కావడంతో గోనె సం చులు తక్కువ అయ్యాయని రైతులు చెబుతున్నారని, అవసరమైన సం చులు సరఫరా చేయాలని డీఈ ఎసఎం పద్మాదేవిని ఆదేశించారు. అనంతరం దావులూరులోని బాలాజీ మిల్లులో ధాన్యం దిగుమతిపై ఆరా తీశారు. రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని యాజమాన్యాన్ని హెచ్చరించారు. తర్వాత వణుకూరు రైతుసేవా కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి, తహసీల్దార్ భవన్నారాయణ, జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, టీడీపీ జిల్లా కార్యదర్శి అన్నే ధనయ్య, తెలుగురైతు జిల్లా కార్యదర్శి మద్దాలి సాయిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు సుదిమళ్ల రవీంద్ర, జనసేన జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ పులి కామేశ్వరరావు పాల్గొన్నారు.

**24 గంటల్లోనే నగదు జమ చేసింది ప్రభుత్వం**

ఖరీఫతో పాటు దాళ్వాలోనూ ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే ఖాతాల్లో కూటమి ప్రభుత్వం నగదు జమ చేసిందని రైతులు మంత్రి నాదెండ్ల మనోహర్ వద్ద ఆనందం వ్యక్తం చేశారు. మునుపెన్న డూ లేనివిధంగా రూ.1600 మద్దతు లభించిందని తెలిపారు. హమాలీలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు

## జీవితం - వి''చిత్రం''




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 18 ఏప్రిల్ 2025,
తిథి : శుద్ధ పంచమి (సా.05:10వ.కు),
నక్షత్రం : జ్యేష్ట (ఉ.08:22వ.కు)
బ్రహ్మ ముహూర్తం : తె.04:17 ల తె.05:05
రాహుకాలం : ఉ.10:34ల మ.12:07,
యమగండం : మ.03:14ల సా.04:47,

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 18 ఏప్రిల్ 2025,
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:52
సూర్యోదయం : ఉదయం గం. 06:05
జొహర్ : మధ్యాహ్నం గం. 12:20
అసర్ : సాయంత్రం గం. 03:32
మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:34
ఇష : రాత్రి గం. 07:47




జన స్వరం


**విలేకరులు కావలెను**

“జనస్వరం” ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత.. అందులో వాస్తవం ఎంత..

ఏపీలో అధికార కూటమికి పవర్ దక్కి అక్షరాల పది నెలలు నిండింది. ఈ పది నెలలలో ప్రభుత్వం తన ప్రాధాన్యతలు చెబుతోంది. చేయాల్సినవి చేస్తోంది సరే సూపర్ సిక్స్ హామీల సంగతి ఏమిటి అంటే వాటికీ ఒక టైం బాండ్ ప్రోగ్రాం పెట్టుకున్నట్లుగా ఉంది. ముందు అభివృద్ధి మీదనే ఫోకస్ పెట్టినట్లుగా కనిపిస్తోంది. ఇక సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదని అసంతృప్తి జనాల్లో ఉందని ప్రచారం సాగుతోంది. అయితే అది ఏ మోతాదులో ఉందో తెలియదు. అయిదేళ్ళ పాటు ప్రతిపక్షంలో ఉండడంతో టీడీపీలో నియోజకవర్గాల స్థాయిలో కొందరు నేతల జోరు ఎక్కువగా ఉందని ఆరోపణలు ఉన్నాయి. అలాగే మూడు పార్టీలు కూటమిలో ఉండడంతో ఆధిపత్యం పోరు ఉంది. అలాగే పేచీలూ కొన్ని చోట్ల ఉన్నాయి. మంత్రులుగా కొత్తవారు ఎక్కువ మంది కావడంతో పాలన ఇంకా గాడిలో పడలేదని కూడా ఉంది. అయితే అవన్నీ కూడా కాలక్రమంలో సర్దుబాటు చేసుకోవడానికి కూటమి పెద్దలు చూస్తున్నారు. ఇదిలా ఉంటే పది నెలల కాలంలోనే టీడీపీ కూటమి మీద జనంలో అసంతృప్తి పెరిగిపోయిందని ఇప్పటికిపుడు ఎన్నికలు పెడితే 70 అసెంబ్లీ నియోజకవర్గాలలో కూటమి ఎమ్మెల్యేలకు ఇబ్బంది తప్పదని కూడా సర్వేలు వస్తున్నాయి. అవి ఫేక్ సర్వేలు అని ప్రత్యర్థి పార్టీ తయారు చేయించి సోషల్ మీడియాలో వండి వారుస్తోందని కూటమి నేతలు అంటున్నారు. అయితే కూటమి ప్రభుత్వం పట్ల తక్కువలో తక్కువ అసంతృప్తి అయితే ఉందని తటస్థ సర్వేలు చెబుతున్నాయి. అవి ప్రమాదకరం అయితే కావు సర్దుబాటు చేసుకోగలిగేవే అని అంటున్నారు. అదే సమయంలో కూటమికి జనాదరణ తగ్గిపోయి వైసీపీకి రెడ్ కార్పెట్ వేసే పరిస్థితి ఉందా అంటే లేదంటున్నారు. ఎందుకంటే గడిచిన పది నెలలలో వైసీపీ ఎక్కడా గట్టిగా నిలిచింది లేదంటున్నారు. వైసీపీలో భారీ ఓటమి తరువాత ఒక్కసారిగా నిర్వేదం ఆవరించిందంటున్నారు. అధినాయకుడి నుంచి దిగువ స్థాయి క్యాడర్ వరకూ నైరాశ్యంలోకి వెళ్లిపోయారంటున్నారు. ఇక చూస్తే పార్టీ పెద్దగా ఆందోళనలు నిర్వహించినది లేదని చెబుతున్నారు. అధినాయకత్వం కూడా జనంలోకి పెద్దగా వచ్చిన



దాఖలాలు లేవు. పార్టీకి కమిటీలు వేసింది. అలాగే బాధ్యతలు అప్పగించింది. కానీ నాయకులు మాత్రం ఇళ్ళ నుంచి బయటకు కాలు మోపడం లేదు. దాంతో ఏడాది నిండా కాకుండానే వైసీపీ రాజకీయ కార్యకలాపాలు అన్నీ సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోయాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ పట్ల జనాలు మొగ్గు చూపుతున్నారా అంటే పెద్దగా లేదనే అంటున్నారు. పథకాల లబ్దిదారుల విషయం తీసుకుంటే మాత్రం అప్పట్లో అలా ఇచ్చారు, ఇపుడు ఇవ్వడం లేదు అన్న చర్చ ఉంది. కానీ అది వైసీపీకి పాజిటివిటీని ఏ మేరకు తెచ్చి పెడుతుందన్నది అయితే కొలమానం లేదని అంటున్నారు వైసీపీ జనాల వద్దకు వెళ్ళి పార్టీని పటిష్టం చేసుకున్నట్లు అయితే ఎంతో కొంత మొగ్గు కనిపించేదంటున్నారు. మరో వైపు చూస్తే నిండా ఏడాది కూడా కూటమి అధికారంలోకి వచ్చి కాలేదు. దాంతో కూటమి ప్రభుత్వం మీద జనాలలో ఆశలు బాగానే ఉన్నాయి. లేట్

## ఎడిటోరియల్

అయినా ఇస్తారన్న నిబ్బరం కూడా ఉందంటున్నారు. దాంతో తొలి ఏడాదిలోనే భయంకరమైన అసంతృప్తి వచ్చేసి వైసీపీ పట్ల అది పాజిటివ్ వేవ్‌గా మారేటంత సీన్ అయితే లేదని అంటున్నారు. మరో వైపు చూస్తే ఓటమి తరువాత అనూహ్యంగా వైసీపీ బలహీనపడిందంటున్నారు. చాలా జిల్లాలలో సరైన నాయకులు లేకపోవడం గట్టి నాయకులు కూటమి వైపుగా జంప్ కావడం ఉన్న నాయకులు సైలెంట్ కావడంతో వైసీపీ పూర్తిగా సొంత ఇబ్బందుల్లో ఉందంటున్నారు. దాంతో వైసీపీ ముందు తన ఇల్లు చక్కదిద్దుకుని బయటకు రావడానికి చాలా టైం పడుతుందంటున్నారు. ఇక ఏ ప్రభుత్వం మీద అయినా తొలి మూడేళ్ళూ జనాలు పూర్తి విశ్వాసం కనబరుస్తారు. తప్పులు చేసినా దిద్దుకునే చాన్స్ ఇస్తారు. అప్పటికీ కుదరకపోతేనే వ్యతిరేకత వస్తుంది. అయితే ఆ వ్యతిరేకతను ఒడిసిపట్టి తామే ఆల్టర్నేషన్ అని నిరూపించుకునే గట్టి పార్టీ కూడా ఎదురుగా ఉండాలి. ప్రస్తుతానికి అయితే ఓటమి బాధలోనే వైసీపీ ఇంకా ఉందంటున్నారు. వైసీపీ స్వీయ లోపాలు తప్పిదాల నుంచి బయటపడి అంతా చక్కదిద్దుకుంటే మూడేళ్ళ తరువాత రాజకీయం ఏమైనా టర్న్ అవుతుందేమో కానీ ఇప్పటికి అయితే ఏపీలో వైసీపీ పెద్దగా పుంజుకోలేదన్న విశ్లేషణలు వస్తున్నాయి.



జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**పులివెందుల, ఏప్రిల్ 17 (జనస్వరం) :** పట్టణ పరిధిలోని టీడీపీ కార్యాలయంలో గురువారం 57 మంది లబ్ధిదారులకు గాను రూ.45,62,691ల సీఎం సహాయ నిధి చెక్కులను తుంగభద్ర హైలెవల్ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకంలో వర్తించని రోగాలకు తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న నిరుపేదలైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా లబ్ది పొందిన కుటుంబాల తరపున అలాగే పులివెందుల నియోజకవర్గ ప్రజల తరపున సీఎం చంద్రబాబుకు మారెడ్డి జోగి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రక్తదానం చేసిన జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు పాలా శ్రీనివాస్**




**పాలకొల్లు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల నుండి చేస్తున్న రక్త సేకరణలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్ జరిగినట్లు జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు పాలా శ్రీనివాస్ తెలిపారు. పాలకొల్లు, యలమంచిలి, ఆచంట పోడూరు, మండలాల నుండి పంచాయితీ సెక్రటరీ లు, సచివాలయం సిబ్బంది సమష్టిగా హాజరై స్వచ్ఛందంగా బ్లడ్ ను, డొనేట్ చేశారు. జిల్లా పంచాయితి కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు పాలా శ్రీనివాస్, పాలకొల్లు మండల సెక్రటరీల అధ్యక్షుడు బంగారు శివ రామకృష్ణ తదితరులు ముందుగా బ్లడ్ డొనేట్ చేసి అందరిలోనూ ఉత్తేజం నింపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ రక్తదాన శిబిరాన్ని ఎంపీడీఓ ఉమా మహేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డిప్యూటీ ఎంపీడీఓ మూర్తి బాబు, మండల ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరి బాబు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఉద్యాన కళాశాల విద్యార్థుల ఎంపిక



**పులివెందుల ఏప్రిల్ 17 (జనస్వరం) :** పట్టణ పరిధిలోని ఉద్యాన కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థులు బి.హేమంత్, ఎస్. ప్రశాంత్, కె.దిలీప్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ అసోసియేట్ డీన్ డాక్టర్ రాచకుంట నాగరాజు తెలిపారు. ఈ విద్యార్థులు మే 2 నుంచి 5వ తేదీలలో అయోధ్యలో జరిగే 22వ ఆల్ ఇండియా అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ యూనివర్సిటీస్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. అక్కడ కూడా తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# అరటి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- రూ.42 కోట్ల పంట నష్టం
- నయా పైసా కూడా చెల్లించని పరిహారం
- ప్రభుత్వం అందిస్తానన్న పరిహారం క్లినింగ్‌కు ఏమాత్రం సరిపోదు
- తక్షణమే పరిహారం చెల్లించాలంటూ అవినాష్ రెడ్డి డిమాండ్



**పులివెందుల ఏప్రిల్ 17 (జనస్వరం) :** వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న అరటి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలో రెండు రోజుల క్రితం వీచిన పెనుగాలులకు దెబ్బతిన్న అరటి తోటలను గురువారం ఆయన రైతులతో కలిసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మూడు వారాల్లో సంభవించిన ఈదురు గాలులకు మొత్తం రూ 42 కోట్ల పంట నష్టం జరిగిందన్నారు. మార్చి నెలలో జరిగిన పంట నష్టానికి అదే నెలా కొరకు చెల్లిస్తామన్న పంట పరిజ్ఞాష్ట పరిహారం ఇంతవరకు నయా పైసా చెల్లించలేదని ఆయన ఆరోపించారు. మూడు వారాల క్రితం వీచిన ఈదురు గాలులు వడగండ్ల వానలకి 1420 ఎకరాల్లో అరటి పంట నాశనమైందన్నారు. ఈ నష్టం నుంచి రైతులు కోలుకోకముందే, తాజాగా మరోసారి సోమవారం వీచిన ఈదురుగాలులు మిగిలిన పంటను కూడా ధ్వంసం చేశాయి. ఈ మూడు వారాల్లో మండలంలో మొత్తం 2150 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు నిర్ధారించారని తెలిపారు. ఈ భారీ విపత్తు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ఒక్కో ఎకరానికి అరటి సాగుకు రైతుకు 1.5లక్షల నుంచి రూ.2 లక్షలు ఖర్చు వస్తుందన్నారు. మూడు వారాల్లో రూ.42 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని, ఇంత భారీ నష్టాన్ని రైతులు భరించలేనిస్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరాకు రూ.14 వేలు హెక్టర్‌కి రూ.35,000ల ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని ప్రకటించిందన్నారు. కానీ, నష్టపోయిన పంటను క్లీన్ చేయడానికే ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25వేలు ఖర్చవుతాయన్నారు. ఈ ఇన్పుట్ సబ్సిడీతో కనీసం క్లీనింగ్ ఖర్చు కూడా రాదన్నారు. మూడు వారాల క్రితం పంట నష్టపోయిన రైతులకు మార్చి 31లోపు ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా సాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంట బీమా కూడా రైతులకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ఇప్పుడు నేలకొరిగిన అరటిపంట ఏదయితే ఉందో అది 2024 ఖరీఫ్‌కి సంబంధించినది 2024 ఖరీఫ్‌కి సంబంధించిన భీమా లైవ్‌గానే ఉందని 2023 ఖరీఫ్‌లో ఏదైతే గైడ్లైన్స్ ఉన్నాయో అవే గైడ్లైన్స్ 2024 భీమలో కూడా ఉన్నాయని చెప్పి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వాతావరణ ఆధారిత పంట బీమా (వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్) ఆధారంగా నష్టాన్ని అంచనా వేస్తోందని, కానీ దురదృష్ట వశాత్తూ లింగాల మండలంలో ఒక్క ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ కూడా సరిగ్గా పని చేయడం లేదన్నారు. ఈ లోపభూయిష్ట పరికరాల ఆధారంగా బీమా ఇస్తే, రైతులు పూర్తిగా నష్టపోతారని వివరించారు. హార్టికల్చర్ అధికారులు మార్చ్ 25న కలెక్టర్‌కు ఈ విషయాన్ని తెలియచేస్తూ లేఖ కూడా రాశారని ఆయన గుర్తు చేశారు. చెట్లు నేలకొరిగినప్పుడు గాలి వేగం ఎంత ఉందనేది ప్రామాణికం కాదని పంట నష్టమైందనేది మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రెవెన్యూ, హార్టికల్చర్ అధికారులు ఫోటోలతో సహా "క్రాప్ లాస్ ఇన్ఫర్మేషన్" అప్లోడ్ చేసి నష్టానికి సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు పంపారన్నారు. కాబట్టి, పని చేయని వెదర్ స్టేషన్ డేటాను పక్కనపెట్టి, పంట నష్టాన్ని ఆధారంగా తీసుకుని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు బీమా కూడా అందించాలని అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. బీమా, సబ్సిడీ రెండూ కలిస్తేనే రైతులకు కనీసం 40శాతం నష్టం భర్తీ అయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. "కేవలం ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి సాకులు చెప్పడం కాదని, ప్రభుత్వం ముందుకొచ్చి రైతులకు న్యాయం చేయాలని, ఇన్పుట్ సబ్సిడీతో పాటు భీమా కూడా ఇవ్వాలని, ఆయన రైతుల తరపున గట్టిగా డిమాండ్ వాదించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు పులివెందుల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, లింగాల వైసీపీ మండల కన్వీనర్ అంబకపల్లి బాబు రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అలవలపాటి శ్రీనివాసులు రెడ్డి, లింగాల మండల యూత్ కన్వీనర్ అలవలపాటి మనోహర్ రెడ్డి, మండలస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ వ్యవసాయ సహాయకులు, నేచురల్ ఫార్మింగ్ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం



**యలమంచిలి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయంలో డివిజన్‌లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, నేచురల్ ఫార్మింగ్ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక ఏడీఏ సమంత అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు పరుస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, విత్తనాల సరఫరా, భూసార పరీక్షలు మట్టి నమూనాల సేకరణ సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు. మట్టి నమూనాలు ఈ నెల 15 నుండి వచ్చే నెల 15లోపు శిక్షణా తరగతులలో చెప్పిన విధంగా శాస్త్రీయ పద్ధతిలో తీసి ల్యాబ్‌కు పంపించాలని సూచించారు. సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వనరుల కేంద్రం (డీఆర్‌సీ) ఏడీఏ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేచురల్ ఫార్మింగ్ ద్వారా వివిధ రకాల కషాయాలు తయారీ వాటి ఉపయోగాలు వారికి వివరించారు. మట్టి నమూనాల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సిబ్బందికి తెలియజేశారు. వ్యవసాయ శాఖ అమలుపరుస్తున్న వివిధ రకాల స్కీములు గురించి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. డీఆర్‌సీఏఓ మాట్లాడుతూ నేచురల్ ఫార్మింగ్ లో విత్తన శుద్ధి చేయు విధానం డెమో చూపించారు. యలమంచిలి వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ మట్టి నమూనాల సేకరణ సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నేచురల్ ఫార్మింగ్ సిబ్బంది ఒక కాయగూరలు స్టాల్ ఏర్పాటు చేసి సిబ్బందికి అభ్యుదయ రైతులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మోహన్ రావు, శంకర్, గోవిందు, విజేత సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, వ్యవసాయ విస్తరణాధికారులు సూర్యనారాయణ, దేవుడు నూకరాజు, అభ్యుదయ రైతు మల్ల బాబురావు నేచురల్ ఫార్మింగ్ సిబ్బంది వెంకట లక్ష్మీ, శ్రీనివాసరావు, పోతురాజు నాయుడు, కుమారి పాల్గొన్నారు

## ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్)ను యువత వినియోగించుకోవాలి

**ఎంపీ డాక్టర్ సీఎం రమేష్**



**అనకాపల్లి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ కార్పోరేట్ అఫ్ఫైర్స్ అధ్వర్యంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్)ను అనకాపల్లి జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ పిలుపునిచ్చారు. గత సంవత్సర బడ్జెట్ సమావేశాలలో ప్రకటించిన పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) ద్వారా కార్పొరేట్ వాతావ రణంలో ప్రముఖ కంపెనీల అధ్వర్యంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంగా పెట్టుకుంది. 21-24 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత కోసం 1.25 లక్షల ఇంటర్న్‌షిప్‌లను అందించాలనే లక్ష్యంతో 'పైలట్ ప్రాజెక్ట్' ప్రారంభమైంది. పథకం వివరాలు www.pminternship.mca.gov.in పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేకమైన యాప్ డౌన్లోడ్ చేసుకుని యువత తమ పేరును నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ 22 ఏప్రిల్ 2025 వరకు కొనసాగుతుంది. ఈ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన ప్రతి ఒక్కరికీ నెలవారీ భత్యంగా 5000 రూపాయలు, వన్-టైమ్ గ్రాంట్‌గా రూ.6000లతో పాటు, బీమా కవరేజీ కూడా అందించబడుతుంది. వికసిత్ భారత్‌లో భాగంగా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడం ఈ పథక లక్ష్యం. కనుక అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీ బంగారు భవిష్యత్తుకు బాటను సుగమం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నామని, అనకాపల్లి జిల్లాలోని సంబంధిత శాఖ అధికారులు కూడా ఈ పథకంపై జిల్లాలోని యువతకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నానని, ఎంపీ సీఎం రమేష్ తెలిపారు.

# మరోసారి విద్యార్థుల మనసు గెలుచుకున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**- కృతజ్ఞతలు తెలిపిన 250 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు**





**దెందులూరు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** ఏలూరు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి తరగతులు చదువుతూ సైన్స్ పట్ల మరింత ఆసక్తి కలిగిన 250 విద్యార్థులను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ తరపున వారందరిని బుధవారం రాత్రి ఏలూరు నుంచి హైదరాబాద్ నగర పర్యటనకు పంపించడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. అయితే గతంలో ఇదే విధంగా విశాఖపట్నం పర్యటనకు ఏలూరు జిల్లా విద్యార్థులు వెళ్లిన సమయంలో రాత్రి సమయంలో విద్యార్థులంతా కలిసి ఒక చోటకు చేరుకుని బయలుదేరే సమయంలో బస్సులు కోసం రోడ్ల వద్ద, మైదానాల్లో ఎదురు చూస్తూ చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వచ్ఛందంగా స్పందించి ముందుకు వచ్చారు. ఏలూరులోని అశోక్ నగర్ వద్ద గల కేపీడీటీ హైస్కూల్ ప్రాంగణం నుంచి విద్యార్థులకు స్టార్టింగ్ పాయింట్‌గా నిర్ణయించాలని, అదేవిధంగా బస్సులు వచ్చే వరకు కూడా స్టార్టింగ్ పాయింట్‌కు చేరుకున్న విద్యార్థులు అంతా కూడా రాత్రి సమయం వల్ల ఎలాంటి ఇబ్బంది పడకుండా పాఠశాల ఆవరణలో ఉన్న ఆడిటోరియం లోపల కూర్చునే లాగ వారికి ఎమ్మెల్యే ఆడిటోరియం నిర్వాహకులతో మాట్లాడి ఏర్పాట్లు చేయటంతో పాటు విద్యార్థులు అందరికీ కూడా తాగటానికి జ్యూస్ ప్యాకెట్లు అందించేలా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా హైదరాబాద్‌లో విద్యార్థులకు, వారితో పాటు ఉండే సిబ్బంది అందరికీ కూడా హైదరాబాద్‌లోని ప్రముఖ ప్యారడైజ్ బిర్యానిని డిన్నర్‌గా ఏర్పాటు చేయాలని, అందుకు అయ్యే ఖర్చు అంతా కూడా తాను వ్యక్తిగతంగా చెల్లిస్తానని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అనంతరం ఆడిటోరియం వద్దకు స్వయంగా చేరుకున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు నుంచి హైదరాబాద్‌కు ప్రయాణమవుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినటువంటి ఈ శాస్త్రీయ అధ్యయన యాత్రను విద్యార్థులు మరింత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అధ్యయన యాత్రలో భాగంగా యాత్రకు వెళ్తున్న 250 మంది విద్యార్థుల్లో ప్రతి పదిమందికి ఒక గైడ్ టీచర్‌ను నియమించారు. అదేవిధంగా విద్యార్థులు క్షేమంగా వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చే లాగా కూడా గైడ్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ అధ్యయన యాత్రలో విద్యార్థులకు హైదరాబాద్‌లోని సాలార్జంగ్ మ్యూజియం, బిర్లా ప్లానిటోరియం, చార్మినార్‌తో పాటు అనేక దర్శనీయ ప్రాంతాలను సైతం విద్యార్థులకు చూపించారని, విద్యార్థులకు ఈ యాత్ర వారి జీవితంలో ఒక మంచి జ్ఞాపకంగా మిగిలిపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి అంశాన్ని కూడా ఎంతో సుదీర్ఘంగా పరిశీలించడం, పరిశోధించడం, విశ్లేషించడం వంటి అనేక అంశాలను సైన్స్ మనకు నేర్పిస్తుందని, ఈరోజు నిత్యం మన జీవన విధానంలో జరిగే ప్రతి పని నుంచి, అంతరిక్షంలో జరిగే అద్భుతాలను సైతం విశ్లేషించగలిగేది కేవలం సైన్స్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, కాబట్టి విద్యార్థి దశలోనే మీరంతా కూడా సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండడం ఎంతో అభినందనీయమని విద్యార్థులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందించారు. అనంతరం హైదరాబాద్ నగరానికి 5 బస్సుల్లో బయలుదేరి వెళున్న ఏలూరు జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల శాస్త్రీయ అధ్యయన యాత్రను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిరస్మరణీయుడు దేవినేని రాజశేఖర్ (నెహ్రూ)





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 (జనస్వరం) :** స్థానిక జూపూడి గ్రామంలోని ఏబీసీ సర్వీస్ సెంటర్ ప్రాంగణంలో, మాజీ మంత్రి స్వర్గీయ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని పచ్చిగోళ్ళ పండు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన స్వర్గీయ దేవినేని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. తర్వాత పచ్చిగోళ్ళ పండు జూపూడి గ్రామంలోని పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సాయంతో చాలామంది లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నెహ్రూ జీవితం అంతా ప్రజాసేవకే అంకితమైనది. ఆయన ఆశయాలను నిలుపుకోవడం మన బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీసీ సర్వీస్ సెంటర్ చైర్మన్ బత్తుల రాజేష్, కేంద్ర సభ్యులు, గ్రామస్తులు, దేవినేని నెహ్రూ అభిమానులు పెద్ద సంఖ్యలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సాంఘిక సేవకు ప్రతిరూపంగా నిలిచింది.

## నేటి నుంచి శ్రీ నాగాస్విని పేరంటాలు తల్లి వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** గాలాయగూడెంలో వెలసిన శ్రీ నాగాస్విని పేరంటాలు తల్లి నాలుగవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ పూజారి అన్నవరం దుర్గమ్మ, పూజారి శ్రీనివాసరావు కనకదుర్గ అన్నారు. 18వ తేదీ రాత్రి కూచిపూడి నృత్యాలు డాన్స్ బేబీ డాన్స్ 19వ తేదీ రాత్రి చింతామణి నాటకం 20న మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరుగుతాయన్నారు. ఉత్సవాలు చివరి రోజు 20న వేలాది భక్తులు సమక్షంలో ఉదయం 11 గంటలకు శ్రీ నాగాస్విని అమ్మవారి ఆలయ ఆవరణలో అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని దీవెనలు పొందాలని కోరారు. ఉత్సవాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభోత్సవం చేస్తారని తెలియజేశారు. కాగా ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.

## ఘనంగా జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**కిర్లంపూడి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** మండలంలోని జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుమారుడు జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు తూము కుమార్ కుర్ల చినబాబు కాళ్ల వెంకటెష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి తోట గాంధీ ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు భూపాల్ పట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడి కాశీబాబు జగపతి నగరం గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు డిసి వైస్ చైర్మన్ నీలం శ్రీను అనుకుల శ్రీకాంత్ పాటంశెటి మురళీకృష్ణ కుంచే తాతాజీ కంచుమర్తి రాఘవ నీటి సంఘం అధ్యక్షుడు తూము శ్రీరామమూర్తి పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ముందుగా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి అందరికీ నోరు తీపి చేసారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ముక్కోలు గ్రామ సర్పంచ్ జ్యోతుల రాంబాబు గౌతు చిన్న ఆదారి నానాజీ గండే కాశీ గొడె బాల కిర్లంపూడి ఉన్నత పాఠశాల చైర్మన్ ఆళ్ల బాబులు బొదిరెడ్ల సుబ్బారావు గంగిరెడ్ల దొరబాబు మంచికంటి శ్రీను డాక్టర్ సత్యానందం మద్దాల మణికంఠ స్వామి బూరయ్య సంతోష్ ఎడ్ల కృష్ణ పలువురు పాల్గొన్నారు.

## రామరక్షా రథయాత్ర విజయవంతం చేయాలి



**యలమంచిలి/అచ్యుతాపురం, ఏప్రిల్ 17 (జనస్వరం) :** అచ్యుతాపురం మండలంలో ఈ నెల 20న ఆదివారం పూడిమడక గ్రామానికి వస్తున్న అయోధ్య "శ్రీరామరక్ష రథయాత్ర"ను మనమంతా విజయవంతం చేయాలని గురువారం నాడు పూడిమడకలో శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో ధార్మిక సభ్యుల సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ధర్మ రక్షా సమితి కార్యదర్శి కొల్లి అప్పారావు మాట్లాడుతూ అయోధ్య ట్రస్టు వారు, కేంద్రం వారి సలహా మేరకు ఈ శ్రీరామరక్ష రథయాత్ర బాధ్యత ఆనంద్ కుమార్ తీసుకోవడం జరిగిందని, ఇది మీ అందరి సహకారంతో మీరే ముందుకి నడిపించే బాధ్యత తీసుకొని, ప్రజల్లో హిందూ ధర్మంపై చైతన్యం తీసుకొచ్చే బాధ్యత అందరూ తీసుకోవాల్సిందిగా కోరారు. కమిటీలకు ఈ రథయాత్ర బాధ్యత అప్పగించి శోభాయాత్రగా భక్తులు వచ్చి వారి గ్రామంలోకి రథాన్ని మేల తాళాలతో ఆహ్వానించాలన్నారు. అనంతరం అచ్యుతాపురం ద్వారపురెడ్డి బాబ్జిని, సర్పంచ్ కూండ్రపు వెంకునాయుడుని, జంగులూరు సర్పంచ్ సత్యారావుని కలిసి రథయాత్ర గురించి తెలియజేశారు. విశాఖ డైరీ అచ్యుతాపురం మేనేజర్ పడాల గురునాథరావు మాట్లాడుతూ ముందురోజు కాషాయ జండాలు అందజేస్తామని వాటిని రథం మార్గాల్లో కట్టడం అడ్డంకులు లేకుండా క్లియరెన్స్ చేయటం ముందు రోజే జరిగిపోవాలని ప్రధాన అలంకరించాలన్నారు. కార్యక్రమంలో కొల్లి అప్పారావు, విశాఖ డైరీ సూపర్వైజర్ మల్లపురెడ్డి శ్రీను, ఆలయ అర్చకులు పులకండ గోపాలచార్యులు, మేరుగు రాజారావు, బాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ హాస్పిటల్, ఏపీఐసీ కార్యాలయం నిర్మాణ పనులు పరిశీలన





**అచ్యుతాపురం, ఏప్రిల్ 17 (జనస్వరం) :** మండలంలో పూడిమడక వెళ్లే రహదారిలో ఈఎస్ఐ హాస్పిటల్ మ్యాపు, ఏపీఐసీ కార్యాలయం నిర్మాణ పనులను నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్ సంబంధించిన పనులు వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకాలు సాధించిన ఏసీపీ హరి ప్రసాద్‌కు శుభాకాంక్షలు

**టేబుల్ టెన్నిస్ విభాగంలో రెండు పతకాలతో రాష్ట్రానికి గౌరవం**



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (జనస్వరం) :** కేరళలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ – 2025లో టేబుల్ టెన్నిస్ పోటీలలో డబుల్స్ అండ్ మిక్స్డ్ డబుల్స్ విభాగాల్లో రెండు కాంస్య పతకాలు గెలుచుకుని రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడంలో విశేషంగా నిలిచిన వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్ట హరి ప్రసాద్‌ను, నగరంలోని ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ విభాగానికి చెందిన సిబ్బంది మాట్లాడుతూ, "ఏసీపీ హరి ప్రసాద్ సార్ సాధించిన ఈ విజయం పోలీస్ శాఖలో స్పోర్ట్స్ క్షేత్రానికి ఉత్తేజాన్ని కలిగించనుంది. సేవలో మాత్రమే కాకుండా క్రీడల్లోనూ అద్భుత ప్రతిభ కనబరిచినది గర్వకారణం," అని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో దేశవ్యాప్తంగా నుంచి వేల మంది పోలీస్ అధికారులు పాల్గొన్న వేళ, హరి ప్రసాద్ రెండు పతకాలతో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం విశేషం.

## పిల్లల కోసం ప్రత్యేక ఎగ్జిబిషన్

**- కరీంనగర్‌లో అర్షద్ బాటి ఆధ్వర్యంలో నిర్వహణ**

**- ప్రతినిత్యం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ**




**కరీంనగర్, ఏప్రిల్ 17 (జనస్వరం) :** కరీంనగర్‌లో వేసవి సెలవులను పురస్కరించుకుని పిల్లల కోసం ప్రత్యేక ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనను స్థానిక యజమాని అర్షద్ బాటి నిర్వహిస్తున్నారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకూ ఈ ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుంది. వేసవి సెలవుల్లో పిల్లలు ఆడుకునేందుకు, సంతోషంగా సమయాన్ని గడిపేందుకు ఈ ప్రదర్శన మంచి వేదికగా మారింది. ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల ఆటపాటలతో పాటు పిల్లల కోసం ప్రత్యేక ఆకర్షణలు ఉన్నాయి. ప్రతి రోజు సందర్శకులతో కిక్కిరిసిపోతున్న ఈ ప్రదర్శన కరీంనగర్ ప్రజలకే కాదు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కూడా విశేషంగా ఆకర్షిస్తోంది.

## బురాన్‌పూర్ వివోఏను తొలగించాలని ఏపీఎంకు మహిళా సంఘాల వినతి



**బొంరాస్‌పేట, ఏప్రిల్ 17 (జనస్వరం) :** మండల పరిధిలోని బురాన్‌పూర్ గ్రామంలో విధులుగా నిర్వహిస్తున్న వివోఏ మంజులను విధుల నుండి తొలగించాలని కోరుతూ బురాన్ పూర్ గ్రామ సంఘం-2 సభ్యులు గురువారం ఏపీఎం సాయన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షురాలు భాగ్యమ్మ మాట్లాడుతూ చిన్న సంఘాలలో జరిగే ఆర్జీపీలు సంఘం సభ్యుల సంతకాలు లేకుండానే ఫోర్జరీ చేసిందని, గతంలో వరి ధాన్యం మార్కెటింగ్‌కు సంబంధించి రూ.4,25,000 చెక్కులు రాసి దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ అధ్యక్షురాలు భాగ్యమ్మ కార్యదర్శి శ్రీశైలమ్మ, కోశాధికారి జయమ్మ, చిన్న సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విచారణ చేపట్టి అధికారులకు నివేదిక సమర్పించి, విచారణలో తప్పు చేసినట్లు రుజువైతే ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటాము.

– ఏపీఎం సాయన్న బొంరాస్‌పేట

## తాగునీరు సమస్య పరిష్కరించండి



**కూనవరం, ఏప్రిల్ 17 (జనస్వరం) :** మండలంలోని పలు గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోతుల గుట్టలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసెస్టెంట్ నాగేశ్వరావుకి వినతి పత్రం అందజేశారు. సీపీఎం నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చాలా గ్రామాల్లో ప్రజలు త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్నారన్నారు. కూటూరు గ్రామంలో గతంలో జల్ జీవన్ మిషన్ పథకంలో వేసిన సోలార్ ప్లేట్లు పగిలి పని చేయడం లేదన్నారు. రేగులపాడు, లింగాపురం పంచాయితీ పరిధిలోని గ్రామాలలో జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయక అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కొన్ని చోట్ల కొత్త పథకాలు మంజూరై ఉన్నాయని, కానీ నిర్మాణ ప్రక్రియ కనిపించడం లేదని పేర్కొన్నారు. చూచి రేవుల గూడెం పంచాయితీలో కొత్త పథకంని మంజూరు చేయాలన్నారు. మండల పరిషత్ సమావేశంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య ఈ సమస్యలను ప్రస్థావించినా ఇప్పటి వరకు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. త్వరితగతిన పాత వాటిని మరమ్మత్తు చేయించి రాబోయే కాలంలో మంచి నీటి ఎద్దడి లేకుండా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కొత్త వాటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, ఎంపీటీసీలు అమ్మాజి, జయసుధ పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ ఛైర్మన్ నర్రావాసు



**విజయవాడ, ఏప్రిల్ 17 (జనస్వరం) :** విజయవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన గొల్లపూడి గ్రామ టీడీపీ అధ్యక్షుడు నర్రావాసు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఏఎంసీ ఛైర్మన్ నర్రావాసు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు గూడపాటి పద్మశేఖర్, నూతలపాటి నారద నేతృత్వంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలుసుకున్నారు. ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులైన నర్రావాసుకి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతో పాటు శాలువాతో సత్కరించారు. తమపై నమ్మకంతో విజయవాడ ఏఎంసీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కు నర్రా వాసు కృతజ్ఞతలు తెలిపారు.

## జాబ్ మేళా క్యాలెండర్-2025 ఆవిష్కరణ



**విజయవాడ, ఏప్రిల్ 17 (జనస్వరం) :** ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశాలను అందిపుచ్చుకుని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాంక్షించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్డీఏ – సీడాప్ సంయుక్తంగా 2025 సంవత్సరానికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించనున్న జాబ్ మేళాల తేదీలు, నిర్వహించే ప్రదేశాల వివరాలతో రూపొందించిన క్యాలెండర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాబ్ మేళాను పార్లమెంటు నియోజకవర్గంలోని "నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొవాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎన్.ఐ.ఆర్.డి ప్రొగ్రామ్ నోడల్ ఆఫీసర్ ఎ.ఎన్.వి.నాంచారరావు, డిస్ట్రిక్ ఎంప్లామెంట్ ఆఫీసర్ వై.ఎస్.బ్రహ్మం, ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ (డి.ఎస్.డి.వో) ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఎ.డి.ఎస్.డి.వో దుర్గాప్రసాద్, సిడాప్ జె.డి.ఎమ్ (జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్) సుమలత పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్



**విజయవాడ, ఏప్రిల్ 17 (జనస్వరం) :** రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన షేక్ హసన్ బాషా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను షేక్ హసన్ బాషా కలుసుకున్నారు. రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన షేక్ హసన్ బాషాకి ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్.ఎం.ఫైజాన్, ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మీర్జా ముజఫర్ బేగ్, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ నూర్, స్వర్ణకార సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ షేక్ అమానుల్లా, ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి అఫ్సర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ ఛైర్మన్ కోగంటి బాబు



**విజయవాడ, ఏప్రిల్ 17 (జనస్వరం) :** కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన కంచికచర్ల మండలపార్టీ అధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ (కోగంటి బాబు) ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలుసుకున్నారు. ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులైన కోగంటి బాబుకి ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతో పాటు శాలువాతో సత్కరించారు. తమపై నమ్మకంతో విజయవాడ ఏఎంసీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కు కోగంటి బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈస్టర్ పర్వదినం సందర్భంగా 6వ తరగతి ప్రవేశ పరీక్ష వాయిదా

- 21న పరీక్ష నిర్వహిస్తాం
- ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్

**శంఖవరం, ఏప్రిల్ 17 (జనస్వరం) :** మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూలులో 6వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 21న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎస్వీ కిరణ్ తెలిపారు. మోడల్ స్కూలు ప్రవేశానికి గతంలో ఈ నెల 20న నిర్వహిస్తామని తెలిపినప్పటికీ, అదే రోజు ఈస్టర్ పర్వదినం కావడంతో ఈ పరీక్షను ఈ నెల 21వ తేది సోమవారానికి వాయిదా వేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యారులు తొలుతగా ఇంటర్ నెట్ నుండి హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్ టిక్కెట్‌లో ఫొటో లేనివారు రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలను తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రానికి 8.30 గంటలకే చేరుకోవాలని ప్రిన్సిపాల్ కిరణ్ పేర్కొన్నారు.

## గ్రామాల్లో ఉద్యోగ, స్వయం ఉపాధి రంగాలపై అవగాహనతో క్రీడా స్ఫూర్తి పెంచాలి

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- మండల సమాఖ్య అధ్యక్షులు, పంచాయతీ ఛాంపియన్స్ కి అవగాహన సదస్సు
- ప్రభుత్వ పథకాలు, అవకాశాలు వివరించిన జిల్లా అధికారులు



**విజయవాడ, ఏప్రిల్ 17 (జనస్వరం) :** ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ, మైలవరం, జగ్గయ్యపేట, తిరువూరు రూరల్ నియోజకవర్గాల్లో కేశినేని ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకున్న 40 గ్రామాల్లో ఉద్యోగ, స్వయం ఉపాధి రంగాలపై యువతీ యువకులతో పాటు గ్రామ ప్రజలకు అవగాహన పెంచాలని, గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి నింపాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో గురువారం పంచాయతీ ఛాంపియన్స్, మండల సమాఖ్య అధ్యక్షురాలకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై గ్రామీణాభివృద్ధి సంస్థ, స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ, సిడాప్, ఎంప్లామెంట్ విభాగాలకు చెందిన జిల్లా అధికారులతోపాటు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వివిధ విభాగాల ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అధికారులు వివరించారు. నిరుద్యోగులు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నైపుణ్యం పెంచుకొని ఏ విధంగా ఉపాధి పొందవచ్చో వివరించారు. అలాగే స్వయం ఉపాధి రంగంలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవటానికి ఉన్న అవకాశాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కుటుంబానికో వ్యాపారవేత్త ఉండాలనేది సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త వుండే విధంగా మండల సమాఖ్య అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ పంచాయతీ ఛాంపియన్స్ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే యువతీ యువకులకు ఉద్యోగం పొందేందుకు ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమ వివరాలు తెలియజేయాలన్నారు. అలాగే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందే విధంగా కూడా ప్రజలతో పాటు యువతీయువకులను ప్రోత్సాహించాలన్నారు. యువత ఖాళీ ఉండి సమయం వృద్ధా చేసుకోకుండా, చెడు మార్గాలు పట్టకుండా గ్రామాల్లో క్రీడలను అభివృద్ధి చేయాలన్నారు. ఇందువల్ల యువకుల్లో పోటీతత్వం ఏర్పడి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కుటీర పరిశ్రమలు ద్వారా జీవనోపాధి పొందే డ్వాక్రా మహిళలకు అందరికీ ఉపయోగపడే అవసరాలు గుర్తించి కామన్ పెసిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు సమాచారం సేకరించాలన్నారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించటమే కాకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఇందుకోసం కలెక్టర్ లక్ష్మీశ నోడల్ ఆఫీసర్‌గా ఎ.ఎన్.వి. నాంచారరావు నియమించారని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎన్.ఐ.ఆర్.డి ప్రొగ్రామ్ నోడల్ ఆఫీసర్ ఎ.ఎన్.వి.నాంచారరావు మాట్లాడుతూ పంచాయతీ ఛాంపియన్స్ ద్వారా వచ్చే స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన లోన్స్ విషయం పరిశీలిస్తామన్నారు. అలాగే యూనిట్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా గ్రామాల్లో అభివృద్ధి గ్రామాలకు సంబంధించి స్థానిక అధికారుల దృష్టికి తీసుకువచ్చే రకరకాల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పినట్లు గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు కూడా తగిన సహకారం అందిస్తామన్నారు. ఆ తర్వాత సిడాప్ జె.డి.ఎమ్ (జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్) సుమలత మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కార్యక్రమం కింద శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు వున్న అవకాశాలు వివరించారు. సిడాప్ ద్వారా బిఎస్సీ నర్సింగ్ చదివిన యువతీయువకులకు ట్రైనింగ్ ఇచ్చి జర్మన్ పంపిస్తున్నట్లు తెలిపారు. జర్మన్ భాషపై కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను గ్రామీణ ప్రాంతాల్లోని యువతీయువకులకి తెలియపర్చి ఉపయోగించుకునే విధంగా చూడాలని పంచాయతీ ఛాంపియన్స్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ (డి.ఎస్.డి.వో) ఎస్.శ్రీనివాసరావు, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సోసైటీ మేనేజర్ జనార్ధనరావు, డిస్ట్రిక్ ఎంప్లామెంట్ ఆఫీసర్ వై.ఎస్.బ్రహ్మం, ఎన్.టి.ఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్స్ జి.వి.నరసింహారావు, సొంగా సంజయ్ వర్మలతో పాటు డ్వాక్రా సంఘాల మండల సమాఖ్య అధ్యక్షురాలు, పంచాయతీ ఛాంపియన్స్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు

దళిత నాయకులు



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** దళితుల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఎస్సీ వర్గీకరణ బిల్లు మంత్రి మండలి ఆమోదంతో మరోసారి రుజువైందని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొండాడ నారాయుడు, కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బచ్చల నాగశివ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు, ఎస్సీ నాయకలు పలివెల సతీష్, రాజాల చిట్టిబాబు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో దళిత నాయకులతో సమావేశమై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు సీఎం చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఎమ్మెల్యే సత్యప్రభకి రుణపడి ఉంటామన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు దళిత నాయకులతో కలిసి వారు హర్షం వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు, వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టారని, ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక, సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్‌ను సిద్ధం చేసారని తెలిపారు. ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించారని, గ్రూప్–1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్–2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్–3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు వారు తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎస్సీ ఉపకులాల ఏకీకృత, సమానమైన పురోగతి కోసం ఈ నిర్ణయం తీసికోవడం ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలమని భావిస్తున్నట్లు వారు సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దళితులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెడ్డా రాజేంద్రప్రసాద్, చింతపల్లి నూకారావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరుల పునరుద్ధరణ పథకంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు




**యలమంచిలి/రాంబిల్లి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** రాంబిల్లి మండలంలోని ఏషియన్ పెయింట్స్, అంబుజా సిమెంట్ వారి సౌజన్యంతో సీఎస్ఆర్ నిధులతో జడ్ చింతువా లాలంకోడూరు, కృష్ణంపాలెం, రజాల గ్రామాల్లో నీటి వనరుల పునరుద్ధరణ పథకంలో భాగంగా చెరువులను అభివృద్ధి పరచడానికి సుమారు రూ.85 లక్షల పనులకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గురువారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు ప్లాంట్ హెడ్, ఏజీఎం మౌనిక చటర్జీ, సీనియర్ మేనేజర్ హెచ్ ఆర్ రమేష్ కుమార్, మేనేజర్ శ్రీజిత్ టీవీ, సీనియర్ మేనేజర్ చిత్రాడ విజయభాస్కర్, అంబుజా సిమెంట్ ప్రతినిధులు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మహేంద్ర వాద్వానీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కె అనిల్ కుమార్, రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర,స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఒకేరోజు 60 తులాల బంగారం చోరీ..

18 కేజీల పసిడి పట్టివేత

**పులివెందుల, ఏప్రిల్ 17 (జనస్వరం) :** కడప జిల్లా ప్రొద్దుటూరులో ఒకేరోజు రెండు సంఘటనలు జరిగాయి. స్థానిక బొల్లవరం నరాల బాలిరెడ్డి కాలనీలో యెనమల చంద్రశేఖర్ రెడ్డి ఇంట్లో కుటుంబ సభ్యులెవ్వరూ లేని సమయంలో 60 తులాల బంగారం చోరీ జరిగింది. మరోవైపున స్థానిక రామేశ్వరం బైపాస్ రోడ్డులో వాహన తనిఖీల్లో పోలీసులు ఒక కారులో రికార్డులు లేని 18 కేజీల బంగారు ఆభరణాలను పట్టుకున్నారు. ఈ రెండు సంఘటన లపై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి





**నెల్లూరు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** నగరంలోని 47వ డివిజన్ గుప్తా పార్క్ సెంటర్‌లో వైసీపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి.. స్థానిక వైసీపీ నాయకులతో కలిసి వైసీపీ సిటీ ఇన్‌చార్జ్ అండ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 49వ డివిజన్ వైసీపీ నాయకులు షఫీ ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు, పలువురు విద్యార్థులకు చంద్రశేఖర్ రెడ్డి మజ్జిగ అందజేశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి దృష్ట్యా.. ప్రజల దాహార్తిని తీర్చేందుకు వైసీపీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. వైసీపీ ఎల్లప్పుడూ ఏదో ఒక మంచి కార్యక్రమం చేపడుతూ.. ప్రజలకు అండగా.. సేవలందిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో వైసీపీ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గంలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే వ్యాధి నిరోధక శక్తి సాధ్యం

ఎమ్మార్వో సరస్వతి



**వీఆర్ పురం, ఏప్రిల్ 17 (జనస్వరం) :** పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం దరిచేరదని, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు నిర్దిష్ట ఆహార నియమాలను పాటించాలని కూనవరం ప్రాజెక్టు అధికారిని పి. నాగలక్ష్మి అన్నారు. 7వ పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీడీఓ రామాంజనేయ ప్రసాద్, ఎమ్మార్వో సరస్వతి పాల్గొన్నారు. ఎమ్మార్వో మాట్లాడుతూ బాలింతలు బిడ్డకు నాలుగు నెలలనుండి ఆరునెలల వయస్సు వచ్చేవరకూ తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలను రెండేళ్ల వరకూ ఇవ్వవచ్చని తెలిపారు. ఆకుకూరలు కూరగాయలు పాలు గుడ్లుతోనే మంచి పౌష్టికాహారం లభిస్తుందన్నారు. అనంతరం పిల్లలకు బారసాల కార్యక్రమాలు, గర్భిణులకు పూలు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు, హెల్త్ డిపార్ట్మెంట్ వారు, అంగనవాడి కార్యకర్తలు, ఆశాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## దత్తాత్రేయస్వామికి విశేషపూజలు..



**శ్రీశైలం, ఏప్రిల్ 17 (జనస్వరం) :** భూమండలానికి నాభిస్థానమైనగా శ్రీశైలమహాక్షేత్రంలో గురువారం ఉదయం దత్తాత్రేయస్వామికి ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణలతో శాస్రోక్తంగా పూజలు జరిపించా మని, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. లోకకల్యాణం కోసం ప్రతి గురువారం దేవస్థానం సేవగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద వేంచేబు చేసివున్న శ్రీదత్తాత్రేయ స్వామికి విశేషపూజలు నిర్వహిస్తారు. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు అర్చక స్వాములు ముందుగా మహాగణపతి జరిపించారు. తదుపరి దత్తాత్రేయస్వామి వారికి పంచామృతాభిషేకం, విశేష పూజల అనంతరం ప్రత్యేక హారతులు సమర్పించారు. లోకొద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపంలో దత్తాత్రేయునిగా అవతరించారని అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడని పురాణాలు చెబుతున్నాయి.

# నేడు చంద్రబాబు పరిపాలన.. స్వర్ణ యుగం..

- రూ.1.71 కోట్లతో పంట కాలవలు వెంబడి
- గ్రావెల్ రహదారులకు శంకుస్థాపన
- పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** జగన్ ఐదేళ్ల పాలన చీకటి మయమైతే, నేడు చంద్రబాబు పాలన స్వర్ణ యుగం వంటిదని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం మన రైతు, మన రామానాయుడు కార్యక్రమంలో రూ 1.71 కోట్లతో పాలకొల్లు మండలం శివ దేవుని చిక్కాల, బల్లిపాడు గ్రామాల్లో పంట కాలవల వెంబడి గ్రావెల్ రహదారుల నిర్మాణ పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి భూమి పూజ జరిపి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైతులకు మేలు జరిగే పనులను, కోట్లాది రూపాయలతో మంత్రి నిమ్మల చేపడుతున్నారటూ, రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి రామానాయుడుకు జేజేలు పలికారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల నాయకత్వం జిందాబాద్ రామానాయుడు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు ఇచ్చారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతాంగానికి ఎటువంటి మేలు జరగలేదని, నేడు చంద్రబాబు పాలనలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర బడ్జెట్లో జలవనరుల శాఖకు రూ.18,019 కోట్ల రూపాయలు కేటాయింపు జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లష్కర్లకు, జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టిన జీతం బకాయిలు చెల్లించడానికి, ఆరు కోట్ల యాభై ఏడు లక్షలను చంద్రబాబు విడుదల చేశారన్నారు. చీకటి ఒప్పందాలతో అంతర్జాతీయ స్థాయిలో అపఖ్యాతి పాలైన జగన్, విద్యుత్ బిల్లులపై మాట్లాడడం చూస్తే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ప్రజా బహిష్కారానికి గురైన జగన్, అసెంబ్లీకి ఎగ్గొట్టేసి, తన తప్పుడు అవినీతి పత్రిక సాక్షి, ఛానల్, ద్వారా అబద్ధాలు అచ్చేసి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నాడనీ తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో 9 నెలల కూటమి ప్రభుత్వంలో పంట కాలముల వెంబడి 130 వరకు గ్రావెల్ రహదారుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టబోతున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లను గత వైసీపీ ఐదేళ్లలో పట్టించుకోకపోవడంతో మళ్లీ ఇప్పుడు మా ప్రభుత్వమే వేస్తుందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ సర్పంచ్ బి.హెచ్ ఇందిరాదేవి, దిడ్ల మణి వజ్రం, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్‌గా ఎన్నికైన కోడి విజయ భాస్కర్, ఇంటి శ్రీరాముడు, నడపన శ్రీనివాస్, దండు కాసిరాజు, పడమట మావుళ్ళ, పనమట సత్యనారాయణమూర్తి, అయినపర్తి వెంకటేశ్వరరావు, అంగర బాబురావు, మంద నాగమణి, మద్దుకూరి విజయలక్ష్మి, మామిడి రత్నకుమారి, సాధనల ఉదయ భాస్కర్, వడ్డే సోమ చంద్రశేఖర్, కోటిపల్లి చిన్నబాబు, గన్నబత్తులు గణేష్, రక్కాల పృథ్వి రాజు, గన్న బత్తుల శ్రీనివాస్, మేడపాటి రమేష్, వాకల్ నాగేశ్వరరావు, గరుగు గోపి నీలం నారాయణ మూర్తి, బోడపాటి కాశీ విశ్వనాథం, కొండేటి నరేష్, గరుగోపి, ఇంటి వెంగళరావు, బల్ల వాసు నడపన మధుసూదన్ రావు, బొప్పన హరి కిషోర్, పాముల రజని కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మేమిద్దరం ఇష్టపడి ప్రేమ వివాహం చేసుకున్నాం.. మాకు ప్రాణ హాని ఉంది

**రక్షణ కోరిన ప్రేమ జంట**



**నెల్లూరు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** బుచ్చిరెడ్డి పాలెం మండలం, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన పంట కాత్యాయని, దగదర్తి మండలం తిరివీది పాడు గ్రామానికి చెందిన పుట్ట పురుషోత్తం ప్రేమ వివాహం ఈనెల 13న చేసుకున్నామన్నారు. గురువారం నెల్లూరు సిటీ జర్నలిస్ట్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంట కాత్యాయని మాట్లాడుతూ మేమిద్దరం ఒకరొకరు ఇష్టపడి వివాహం చేసుకున్నామని, మా కులాలు వేరైనందున నా తల్లితండ్రులు, మా వివాహాన్ని ఒప్పుకోలే దని తెలిపారు. ఇప్పటికే నెల్లూరు రూరల్ డీఎస్పీని, బుచ్చిరెడ్డిపాలెం సబ్ ఇన స్పెక్టర్‌ని కలిసి వివ రాలు తెలిపాలన్నారు. మా ఇంట్లో వాళ్ళ వలన, నాకు, నా భర్త పురుషోత్తంకు ప్రాణహాని ఉందని మీడియా పూర్వకంగా తెలిపారు. మమల్ని, వారి బారినుండి రక్షించాలని జిల్లా పోలీసు వారిని మీడియా ముఖంగా ప్రార్థిస్తున్నామని తెలిపారు.

## చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి...


- ఉపవిద్యా శాఖ అధికారి బాలాజీ
- ఘనంగా నగరపాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం...



**తిరుపతి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** విద్యార్థులు చిన్నప్పటినుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ తెలిపారు. గురువారం కొర్లగుంటలోని నగరపాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయురాలు ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపవిద్య శాఖ అధికారి బాలాజీ, ఎంఈఓ 2 భాస్కర్ నాయక్, అక్కారం పల్లి ఎంసీపీఎస్ స్కూల్ హెచ్ఎం హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందని, నాణ్యమైన విద్యను బోధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. పిల్లలను పాఠశాలలకు విధిగా పంపే అలవాటును తల్లిదండ్రులు అలవర్చుకోవాలని, పాఠశాల ఆవరణలోకి వచ్చిన తర్వాత వారికి విద్య బుద్ధులను నేర్పడం మా ఉపాధ్యాయుల వంతు అని చెప్పారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి టు భాస్కర్ నాయక్ మాట్లాడుతూ మొదటినుంచి కొర్లకుంట నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో ఎక్కువమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, విద్యార్థులకు అనుగుణంగా బోధన పద్ధతులను ఉపాధ్యాయులు బోధిస్తున్నారన్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడేందుకు ఆటల పోటీలు ప్రతిరోజు సాయంత్రం ఒక గంట పాటు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గత వారం రోజులుగా విద్యార్థులకు క్రీడలతోపాటు సంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జీవిత, విజయవాణి ప్రింటర్స్, విద్యాసంస్థల ప్రతినిధి మౌనిక ఆర్థిక సహకారం తో విద్యార్థులకు నోట్ బుక్స్, స్టోరీ బుక్స్ వితరణ చేశారు. అంగన్వాడి ఉపాధ్యాయురాలు శాంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల స్వీకరణ

**జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సందడి**



**మంగళగిరి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో గురువారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంకు ప్రజలు భారీగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలు, సమస్యలపై వివరాలతో కూడిన అర్జీలను సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు నియోజకవర్గం, పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు స్వీకరించారు. ప్రజల సమస్యలను పార్టీలో చర్చించి తగిన పరిష్కారాలు చూపించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ చింతల లక్ష్మి, జనసేన లీగల్ సెల్ ప్రతినిధి బి.నరసింహారావు పాల్గొనడం గమనార్హం. ఈ కార్యక్రమం మొత్తం సౌజన్యంగా, క్రమబద్ధంగా నిర్వహించారు. జనవాణి వేదిక ద్వారా ప్రజల సమస్యలు నేరుగా నాయకత్వానికి చేరవేయడం ద్వారా ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుందని పార్టీ నేతలు పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్**



**పాలకొల్లు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. గురువారం రూరల్ గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడి విజయభాస్కర్ హాజరయ్యారు. మాట్లాడుతూ మేజర్ పంచాయతీ అయిన పాలకొల్లు రూరల్ గ్రామపంచాయతీ 13 హామ్లెట్స్ కలిగి ఉన్న అతిపెద్ద పంచాయతీ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విలీనంలో ఏడు గ్రామాలు, మున్సిపాలిటీలో విలీనం కానున్నాయన్నారు. అయితే కొన్ని కారణాలవల్ల విలీనం ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. అటు మున్సిపాలిటీ ఇటు పంచాయతీ కాకుండా రూరల్ గ్రామపంచాయతీ డైలమాలో పడిందని చెప్పారు. మంత్రి నిమ్మల రామానాయుడు కృషితో, 15వ ఫైనాన్స్ నిధులను వినియోగించి అనేక గ్రామాల్లో సీసీ రోడ్లను వేయడం జరిగిందన్నారు. మండల డిప్యూటీ ఎంపీడీవో తాళ్ల మూర్తి బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోగా పని కల్పించాలని, లేదంటే నష్టపరిహారం చెల్లించాలని నిబంధన ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా 300 మందికి జాబ్ కార్డులను అందజేశారు. టిడిపి మండల కార్యదర్శి పాముల రజని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎవరికి ఎలాంటి అవసరం ఉందనేది స్థానిక గ్రామ నాయకుడు, అక్కడి ప్రజల కంటే నిమ్మల రామానాయుడుకు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. సుమారు 400 కోట్ల నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత మంత్రి రామానాయుడుకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొడ్డా శ్రీనివాసరావు, మాజీ మండల ఉపాధ్యక్షుడు దిడ్ల రామాంజనేయులు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి సీహెచ్ సత్యనారాయణ (సత్తిబాబు), జక్కంపూడి రాంబాబు, భద్ర రావు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్లే కార్డుల ద్వారా ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ నిరసన

**ఎమ్మిగనూరు డిపో వద్ద డిమాండ్లపై ఆందోళన**



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఎమ్మిగనూరు డిపో వద్ద గురువారం ప్లే కార్డుల నిరసన నిర్వహించారు. కుప్పం డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఏం. రఫీక్, ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పీఎం డి.ఇస్మాయిల్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమైన డిమాండ్లను ఈ సందర్భంగా ఉత్కంఠగా వినిపించారు.

– 1/2019 భద్రతా సర్క్యులర్‌ను అమలు చేయాలి
– ఉద్యోగుల డబుల్ డ్యూటీకి రుసుము పెంచాలి
– ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వారా న్యాయమైన వేతనాలు చెల్లించాలి
– అక్రమ సస్పెన్షన్లు, రిమూవల్స్‌ను ఆపాలి
– పారదర్శకమైన ట్రాన్స్‌ఫర్ పాలసీ అమలు చేయాలి
– నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లు ఇవ్వాలి
– మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలి
– నాన్ అపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి
– అనారోగ్య సెలవులకు పూర్తి జీవితం మంజూరు చేయాలి
– ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి
– ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ/ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలి
– ఆర్టీసీలోని క్యాడర్ స్ట్రెంత్‌ను అలాగే కొనసాగించాలి
– రిటైర్డ్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణ అనుమతిని ఇవ్వాలి
– ఆఫీసు సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి
– ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్ మంజూరు చేయాలి

ఈ నిరసన కార్యక్రమంలో డిపో సంయుక్త కార్యదర్శి సురేష్ బాబు, డిపో ఎన్.పి.ఎం. సాహెబ్, సహాయ కోశాధికారి ఎం.చంద్ర, ప్రచార కార్యదర్శులు బజారప్ప, ఎం.ఎల్. రెడ్డి, కోశాధికారి జి.బి. నవాజ్, గ్యారేజ్ కార్యదర్శి భాస్కర్, రిటైర్డ్ ఉద్యోగులు నారాయణ, సి.ఎం.డి. దావూద్, ఆన్ కాల్ డ్రైవర్లు అమీర్ శోహైల్, వాలిబష తదితరులు పాల్గొన్నారు. నిరసన శాంతియుతంగా కొనసాగినప్పటికీ, తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు వెలకట్టలేనివి

- నివాళులర్పించిన బొబ్బేపల్లి సురేష్ నాయుడు
- సర్వేపల్లి గ్రామంలో విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు



**సర్వేపల్లి, ఏప్రిల్ 17 (జనస్వరం) :** భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన ప్రముఖ విద్యావేత్త, తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతిని పురస్కరించుకుని నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు నివాళులర్పించారు. ముత్తుకూరు మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ, "డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా, గణనీయమైన తత్త్వవేత్తగా భారతదేశానికి వెలకట్టలేని సేవలు అందించారు. భారత జ్ఞాన సంపదను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు" అని అన్నారు. ఆయన పూర్వికులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సర్వేపల్లి గ్రామంలో నివాసముండగా, విద్యార్థి దశలోనే మద్రాసు రాష్ట్రానికి వెళ్ళిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వర్ధంతిని పురస్కరించుకుని, త్వరలోనే సర్వేపల్లి గ్రామంలో రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ విజ్ఞానోదయ యుగంలో బాలబాలికలు రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండల ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, సుమన్, మస్తాన్, రహమాన్, చిన్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భువన విజయంలో భట్టు మూర్తి పాత్ర సీవీవీకే సాధ్యం



**పాలకొల్లు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** పద్య, సాహిత్య, కళరంగాలలో సీవీవీ సత్యనారాయణ మూర్తి ప్రత్యేక ప్రతిభను చాటుకుంటారని పలువురు వక్తలు అన్నారు. కేవీఎం ఛాంబర్ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ సీవీవీ సత్యనారాయణ మూర్తి రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో గురువారం రాత్రి డాక్టర్ కే.ఎస్.పి.ఎన్ వర్మ అధ్యక్షతన జరిగిన సత్కార సభలో డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్ గురు సహస్రావధాని మాట్లాడుతూ భువన విజయం ఇలాంటి పౌరాణిక పద్య రూపకంలో భట్టు మూర్తి పాత్ర సీవీవీకే సాధ్యమని ప్రశంసించారు. నాటక పరిషత్తుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బుద్దాల రామారావు మాట్లాడుతూ సీవీవీ పద్యగానం వసంతంలో కోయిల రాగం లాగా ఉంటుందన్నారు. డాక్టర్ త్సవటపల్లి సత్యనారాయణమూర్తి, డాక్టర్ చినిమిలి సత్యనారాయణ రావు, జీవీకే రామారావు, వంగా నరసింహారావు, కొట్టి భాస్కర రావు, కేవీ కృష్ణ వర్మ కారుమూరి శ్రీరాములు, తాళాబత్తుల వెంకటేశ్వరరావు, గుడాల హరిబాబు, చాంబర్ అధ్యక్షుడు కారుమూరు వెంకట నరసింహారావు, హరివిల్లు అధ్యక్షులు యర్రం శెట్టి వెంకటరత్నం, రెడ్డప్ప ధవేజీ తదితరులు మాట్లాడారు. సీవీవీ సత్యనారాయణమూర్తి దంపతులను పలు కళా సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కళాకారులు, సాలువతో సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. ముందుగా సీనియర్ కళాకారుడు ధంపూరి దుర్గాప్రసాద్ దుర్యోధన ఏకపాత్ర అభినయం, పోకల జ్యోతి భరత్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి.

## హజ్ కమిటీ మెంబరుగా షేక్ మహబూబ్ బాషా నియామకం



**పులివెందుల, ఏప్రిల్ 17 (జనస్వరం) :** పులివెందుల ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్ బాషా స్టేట్ నామిటేడ్ హజ్ కమిటీ మెంబర్‌గా నియామకం అయినట్లు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ హజ్ కమిటీ యాక్టు ప్రకారం 13 మంది హజ్ కమిటీ సభ్యులను నామినేట్ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. వీరు 3 సంవత్సరాలు ఈ పదవుల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, 28 సంవ త్సరాలు టీడీపీ ప్రయాణంలో ఒక సామాన్య కార్యకర్తగా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా, 2014 నుండి 2019 వరకు 2 సార్లు కంటిన్యూగా పట్టణ అధ్యక్షుడిగా 2022లో రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి గా ఇప్పుడు 2025లో స్టేట్ నామినేటెడ్ హజ్ కమిటీ మెంబెర్‌గా నియామకానికి సహకరించిన సీఎం చంద్రబాబుకి, నారా లోకేష్‌కి పట్టణ ఇంచార్జ్ బీటెక్ రవికి, తన తోటి మిత్రులకు రుణపడి ఉంటానని, పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సేవలు అందిస్తూ మళ్లీ 2029లో చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు తన వంతు శక్తివంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తామని వెల్లడించారు.

## నెల్లూరు రూరల్‌లో 5 ఏసీ బస్ షెల్టర్లు ప్రారంభం

- వీటి పరిశుభ్రత బాధ్యత ప్రజలదే
- కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఐదు బస్సు షెల్టర్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ నందన్‌లతో కలిసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 5 ఏసీ బస్సు షెల్టర్లను స్థానిక నాయకులు, కార్పొరేటర్లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు ఉపయోగపడే 5 ఏసీ బస్ షెల్టర్లు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వేసవికాలంలో వయోవృద్ధుల, పిల్లల, గర్భిణీ స్త్రీల, మహిళల, సౌకర్యార్థం కోసమే ఈ ఏసీ బస్ స్టాప్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం వీటిని వినియోగంలోకి తీసుకురాకపోగా, వీటిని గాలికి వదిలేసిందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఏసీ బస్సు షెల్టర్లను కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి నారాయణ సహకారంతో వీటిని మరల పునః నిర్మించామని మేమెప్పుడూ ప్రజలకు మంచి చేయడం గురించి ఆలోచిస్తూ ఉంటామని తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని, వీటిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలపై కూడా ఉందని గుర్తు చేశారు. రూరల్ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకి కలెక్టర్‌కి, కమిషనర్‌కి, అధికార యంత్రాంగానికి రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు క్లస్టర్ ఇంచార్జీలు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోండి : బుసాల



**జగ్గంపేట, ఏప్రిల్ 17 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్యాన్ని ఇచ్చే పౌష్టికాహారాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని రాజపూడి సర్పంచ్ బూసాల విష్ణు మూర్తి కోరారు. ఐసీడీఎస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌష్టికాహార మాసోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని రాజపూడి అంగన్వాడీ కేంద్రం వద్ద 6 నెలల పిల్లలకు అన్నప్రాసన, గర్భిణీలకు శీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాజెక్టు అధికారిణి ఎమ్ పూర్ణిమ పాల్గొని మాట్లాడుతూ గర్భిణి దాల్చిన నాటి నుండి రెండు సంవత్సరాల కాలాన్ని వెయ్యి రోజుల కాలంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ కాలంలో తీసుకునే పౌష్టికాహారం బిడ్డ ఆరోగ్యాన్నీ జీవిత కాలం సంరక్షిస్తుందన్నారు. అందువల్ల గర్భం దాల్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుంటే ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారం మీకు అందుతుందన్నారు. ఈ 1000 రోజుల కాలంలో తల్లి సరియైన పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. పౌష్టికాహార లోపంతో గర్భస్థ శిశువులో ఎదుగుదల లేకపోవడం, గర్భిణి స్త్రీకి రక్తహీనత, ధనుర్వాతం వచ్చే అవకాశాలు, కాన్పు సమయంలో ఇబ్బందులు ఎదురౌతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రేఖా బులిరాజు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నర్సింహమూర్తి, రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ ఎస్. అమ్మాజీ, హెల్త్ సిబ్బంది భవాని, పండమ్మ, లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మీ, సుబ్బలక్ష్మి, కృష్ణవేణి, శాంత లక్ష్మీ, హెల్పర్ అప్పలరాజు  పాల్గొన్నారు

## భక్తులను ఆకట్టుకున్న.. నృత్యం ప్రదర్శన..



**శ్రీశైలం, ఏప్రిల్ 17 (జనస్వరం) :** శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న నిత్యకళారాధనలో భాగంగా గురువారం ఏర్పాటుచేసిన సంప్రదాయ నృత్యప్రదర్శన భక్తులకు విశేషంగా అకట్టుకుంది. శ్రీ స్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని, ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఆలయ దక్షిణమాడవీధిలోని ధర్మపథం వేదికపై భాస్కర్ డాన్స్ అకాడమి హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ నృత్యప్రదర్శనలో వినాయక కౌత్యం, భో.. శంభో, శివశంభో, శివతాండవం తదితర గీతాలకు అష్టకష్టాలకు సాత్విక, శ్వేతా, వేద తదితరులు భక్తులను ఆకట్టుకునే విధంగా నృత్యప్రదర్శన చేశారు.

## ఘనంగా ఎస్వీఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**నెల్లూరు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** నగరంలోని హరినాథపురంలో ఉన్నటువంటి ఎస్వీఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గ్రాడ్యుకేషన్ డే కార్యక్రమాన్ని టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ గాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డీఈఓ వెంకటేశ్వర నాయక్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రూరల్ అధ్యక్షులు ఎన్వి సుబ్బయ్యలు, పరువులు ప్రముఖ నాయకులు పాల్గొని ఎస్పీఎస్ విద్యాసంస్థల గ్రూప్ ఆఫ్ చైర్మన్ పీవీ రెడ్డి, ప్రవీలా రెడ్డిలతో కలిసి పలువురు విద్యార్థులకు గాడ్యుకేషన్ సర్టిఫికెట్తో పాటు మెమొంటోలను అందజేశారు. అనంతరం విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ చైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ



**విజయవాడ, ఏప్రిల్ 17 (జనస్వరం) :** మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్గా నియ మితులైన పొనకళ్ల నవ్యశ్రీ, ఆమె భర్త మైలవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు బ్రహ్మయ్య ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో గురువారం ఏఎంసీ ఛైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ, బ్రహ్మయ్య దంపతులు మైలవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) నేతృత్వంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలుసుకున్నారు. తమపై నమ్మకంతో మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్గా అవకాశం కల్పించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కు పొనకళ్ల దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ ఛైర్ పర్సన్గా ఎన్నికైనందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందనలు తెలియజేయటంతో పాటు వారిద్దరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి గూడెం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు చేపల మడుగు కాంతారావు, జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు వై.నరసింహారావు, మైలవరం టౌన్ అధ్యక్షుడు గజరావు శ్రీనివాసరావు, మేరుగు నాగేశ్వరరావులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ దర్యాప్తు భయంతో గోశాల అబద్ధాల ప్రచారం

- భూమన వ్యాఖ్యలు అవాస్తవం
- టీటీడీపై కుట్రాత్మక ప్రచారాన్ని ఖండించిన టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం శ్రీరఘురామ్



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17 (జనస్వరం) :** సిట్ దర్యాప్తు భయంతో గోశాల అబద్ధాల ప్రచారమని, భూమన వ్యాఖ్యలు అవాస్తవమని, టీటీడీపై కుట్రాత్మక ప్రచారాన్ని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం శ్రీరఘురామ్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీ గోశాలలో ఆవులు మరణించాయని వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఖండించారు. టీటీడీ పాలనలో గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై కూటమి ప్రభుత్వం సిట్ ద్వారా దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో, తమ అసలు నిజం బయటపడకుండా చేయడానికి ఈ రకమైన దారుణమైన దుష్ప్రచారాలకు వైసీపీ పాలపడుతోందని ఆరోపించారు. భూమన దేవుడిపై నమ్మకంలేని హేతువాదిగా ప్రసిద్ధి, అలాంటి వ్యక్తిని టీటీడీ చైర్మన్గా నియమించి దేవుని సొమ్మును మాఫియా తరహాలో దోచుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో టీటీడీలో 36 మందిని బోర్డు మెంబర్లుగా నియమించడాన్ని హైకోర్టు కొట్టివేసినదాన్ని గుర్తు చేశారు. పారదర్శకతకేమాత్రం ఆస్కారం లేకుండా దాణా, మందుల కొనుగోళ్లలో భారీ అవినీతి, అలాగే నాణ్యతలేని నెయ్యి, విత్తనాల కొనుగోళ్లు జరిపినట్టు చెప్పారు. 2023 ఏప్రిల్ 6న తక్కువ నాణ్యత గల దాణా, మందుల వాడకంతో ఆవులు చనిపోయిన ఘటనపై విజిలెన్స్ నివేదికలో స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, దీనిపై సిట్ దర్యాప్తులో నిజాలు బయటపడుతున్నాయని పేర్కొన్నారు. గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి విజిలెన్స్ అధికారులను గోశాలలోకి అనుమతించకుండా అడ్డుకున్న వైనం అసలు దుర్మార్గపు వ్యవహారానికి నిదర్శనమన్నారు. టీటీడీ నిర్వహణ కేవలం చంద్రబాబు హయాంలోనే పూర్తిగా పారదర్శకంగా సాగిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో పునఃస్థాపన కాగలిగిందని తెలిపారు. టీటీడీ చైర్మన్గా నాయుడు కూడా శ్రీవారి భక్తుడిగా వ్యవహరిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిందల్లా తప్పిదాల మోతమోపుగా నిలిచిందని చెప్పారు. ఇదే సందర్భంలో, పవన్ కళ్యాణ్ సతీమణి స్వచ్ఛందంగా డిక్లరేషన్ ఇచ్చి స్వామి వారిని దర్శించుకున్న విధానాన్ని ప్రశంసించారు. అదే మాన్యమైన మార్గమని, జగన్మోహన్ రెడ్డి చేయకపోవడమే ఆయనలో భక్తి తక్కువ అని ప్రజలు భావించారని తెలిపారు. సర్పంచ్ల సంఘం నాయకుడు ముల్లంగి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, టీటీడీ విషయంలో వైసీపీ చేస్తున్న ఆరోపణలు అబద్ధపు ప్రచారమేనని, భూమన హిందూ కూడా కాకపోవడంతో తాను చైర్మన్ అయ్యే సమయంలో టీడీపీ వ్యతిరేకించిందని గుర్తుచేశారు. దేవాలయాలపై దుష్ప్రచారాలు చేస్తే వైసీపీ నాయకులు ప్రజల ముందు మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో గింజుపల్లి రమేష్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, అన్నెబోయిన రాణి, సంక భాస్కర్, సంక వెంకట్రావు, ఇన్నమూరి రాజు, షేక్ అన్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ వేమిరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు

### డేవిడ్ జాన్ ఆధ్వర్యంలో అనాధాశ్రమాలకు నిత్యావసర సరకుల పంపిణీ





**నెల్లూరు, ఏప్రిల్ 17 (జనస్వరం) :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ నెల 19న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి పుట్టినరోజు నేపథ్యంలో గురువారం టీడీపీ నాయకులు డేవిడ్ జాన్, అతడి అనుచరులు నెల్లూరు పరిధిలోని గీతామయి వృద్ధుల ఆశ్రమం, వియాని, విశ్వ భారతి అంధుల ఆశ్రమానికి 50 వేల విలువైన నిత్యావసర సరకులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి  చేతులమీదుగా వితరణ చేశారు. అనంతరం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతమ్మ మాట్లాడుతూ... ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి జన్మదినం సందర్భంగా డేవిడ్ జాన్ ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, ఇంతమంది యువత తమ వెంట ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సొంత డబ్బులు పెట్టుకుని అనాధాశ్రమాలకు నిత్యావసర సరకులు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా యువతకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ రెడ్డి, మౌళి, బాలాజీ, శామ్యూల్, హరి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నవీన్ పుట్టినరోజు వేడుకలు




**జగ్గంపేట, ఏప్రిల్ 17 (జనస్వరం) :** టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలను గురువారం తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని రామవరం గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నవీన్ రాజకీయ జీవితం యువతకు ఆదర్శమని తన తండ్రి రాష్ట్రస్థాయి నాయకుడైనా సరే తను గ్రామస్థాయి నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారన్నారు. ఇర్రిపాక సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించి, జగ్గంపేట జడ్పిటిసిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లానే అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. అలాగే వంద సంవత్సరాల జిల్లా పరిషత్ శత జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించరన్నారు. రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆడబిడ్డలకు తన ఫౌండేషన్ ద్వారా 2 వేలు పెళ్ళికానుక అందిస్తున్నారన్నారు. అలాగే జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రామవరం ఎంపీటీసీ సభ్యులు దొడ్డ శ్రీను, టీడీపీ నాయకులు మండపాక వెంకటాచలం, జనసేన మండల తెలుగు యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, చనిపోయిన నూకరాజు, నీలం నాగులు, అడబాల అయ్యప్ప, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండపాక పెద్దకాపు, అడపా చక్ర రావు, మరుకుర్తి గంగాధర్, శాఖ వీర్రాజు మండపాక సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధునికి ఆశ్రయం కల్పించిన మణికర్ణిక టీమ్



**జగ్గంపేట, ఏప్రిల్ 17 (జనస్వరం) :** మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామానికి చెందిన పొన్నగంటి శివరామ కృష్ణ అనే వృద్ధుడిని కన్న బిడ్డలు పట్టించుకోకపోవడంతో అనథలా రోడ్డు ప్రక్కన నివసిస్తున్నాడు. విషయం తెలుసుకున్న మణికర్ణిక యువజన సంఘం సభ్యులు సమాచారాన్ని జగ్గంపేట ఎస్ఐ దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయన సహాయంతో అతనికి ఉన్న గాయానికి చికిత్స చేసి, కొత్త దుస్తులు వేశారు. అంతటితో ఆగకుండా పెద్దాపురంలో ఉన్న సాధ్య ఫౌండేషన్ ఆదరణ ఆశ్రమంలో బుధవారం చేర్పించారు. ఇలా అనాథలా ఉన్న ఆ వృద్ధునికి ఆశ్రయం ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్న మణికర్ణిక సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆధరణ ఆశ్రమం నిర్వహకులు చందు, మణికర్ణిక అధ్యక్షులు గున్నాబత్తుల అనూష, టీం సభ్యులు శ్రీను, చిక్కాల మణికంఠ, రాజేష్, పాలూరి రమేష్, పీలా మణికంఠ, చిన్ని, రమేష్, గొల్లం సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ అబ్దుల్ హుస్సేన్



**విజయవాడ, ఏప్రిల్ 17 (జనస్వ రం) :** రాష్ట్ర హజ్ కమిటీలో మెంబర్గా నియమితులైన  తిరువూరు పట్టణ 17వ వార్డ్ కౌన్సి లర్ షేక్ అబ్దుల్ హుస్సేన్  ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయ వాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను అబ్దుల్ హుస్సేన్ కలుసుకు న్నారు. రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్గా నియమితులైన అబ్దుల్ హుస్సేన్కి ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర హజ్ కమిటీలో మెంబర్గా అవకాశం కల్పించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కు అబ్దుల్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందిమళ్ల శేషగిరిరావు, తిరువూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మోదుగు వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మాదల హరిచరణ్ (కిట్టు), తెలుగు యువత నాయకులు రసూల్, హుస్సేన్, శ్రీకాంత్, హరినాథ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూటిపాళెం అడవిలో చిరుత మృతి ఘటన దారుణం

- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించడం హర్షణీయం
- జనసేన పార్టీ రాయలసీమ రిజనల్ కోఆర్డినేటర్ దారం అనిత




**మదనపల్లె, ఏప్రిల్ 18 (జనస్వరం) :** అన్నమయ్య జిల్లా పొన్నూటిపాళెం సమీపంలోని అడవిలో ఉచ్చులో చిక్కుకొని చిరుత పులి బలైన ఘటన బాధకారమని జనసేన పార్టీ రాయలసీమ రిజనల్ కో ఆర్డినేటర్ దారం అనిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఘటనపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించడం హర్షణీయమని తెలిపారు. విచారణ మేరకు పీసీసీఎఫ్ చలపతి రావును విచారణ అధికారిగా నియమించినట్లు తెలిపారు. చిరుత మృతి ఘటనకు సంబంధించి ప్రాథమిక సమాచారం పవన్ కల్యాణ్ పరిశీలించారని, మృతి చెందిన చిరుత గర్భవతి చిరుత కాగా, దాని కడుపులో రెండు చిరుత కూనలు కూడా మృతి చెందడం బాధకారమన్నారు. పొన్నూటిపాళెం వనప్రాంతంలో ఉచ్చులతో వేట చేసేందుకు ప్రయత్నిస్తున్న వేటగాళ్లపై నిఘా ఉంచా లని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అటవీ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని స్పష్టం చేశారు. ఈ ఘటన అనంతరం అటవీ శాఖ అధికారులు ఎలా స్పందించారు? ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించారని, అదే విధంగా విచారణను పర్యవేక్షించాల్సిందిగా అటవీ శాఖ సలహాదారు మల్లికార్జునరావుకు దిశానిర్దేశం చేశారని తెలియజేశారు. అటవీ ప్రాణులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఇటువంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించిన విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (జనస్వరం) :** విదేశీ పర్యటన నిమిత్తం కుటుంబ సమేతంగా ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. రాబోయే జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి భువనేశ్వరికి తినిపించారు. ఈ వేడుకలలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దంపతులు, రాష్ట్ర మంత్రి లోకేశ్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సానా సతీశ పాల్గొన్నారు.